క్లుప్తంగా

కొనసాగుతున్న సమ్మె

భువనగిరిటౌన్ : విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న సమ్మె ఆదివారం కొనసాగింది. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేపట్టారు. 27రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో స్పందన లేదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు మంగ పాండరీ, తిరుపతి, వెంకటేష్ ,వెంకట్ రెడ్డి, శ్రవణ్, అరుణ ,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

త్రిఫ్ట్ పథకాన్ని కొనసాగించాలి


మాట్లాడుతున్న పోచం కన్నయ్య

మోత్కూరు : చేనేత కార్మికుల సంక్షేమం కోసం గతంలో అమలు చేసిన త్రిఫ్ట్ పథకాన్ని ప్రస్తుతం కూడా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరు మున్సిపాలిటీలోని స్థానిక పట్టణ పద్మశాలి సంఘం కార్యాలయంలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగు నెలలుగా త్రిఫ్ట్ పథకం వస్తుందో, రాదోనని కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. చేనేత కార్మికులకు వయస్సుతో నిమిత్తం లేకుండా త్రిఫ్ట్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఎలాంటి మాఫీ షరతులు లేకుండా రూ.2 లక్షల వరకు చేనేత రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వంగరి రాములు, పట్టణ అధ్యక్షులు పోచం భిక్షపతి, ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్, నాయకులు తాటి లక్ష్మణ్, గుర్రం అంబదాస్, జెల్ది సోమయ్య, పోచం నర్సింహ, కందుల వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ పూజారులు శనిగల రవిశర్మ, శేఖర్ శర్మ, ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ బస్వలింగేశ్వర కాలనీ వేల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొమ్ము లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా గోదాసు నర్సింహ, వనం రామదాసు, ప్రధాన కార్యదర్శిగా వేముల ఏలేందర్, కార్యదర్శిగా గుండు సత్యనారాయణ, కోశాధికారిగా చేరాల ప్రేమ్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా కర్నాటి పురుషోత్తం, పోతగల్ల దానయ్య, మెరుగు యతీనందం, గౌరవ సలహాదారులుగా గడ్డం శ్రీను, శెట్టి శ్రీనివాస్, వలందాస్ లక్ష్మీనారాయణ, సభ్యులుగా జినుకల స్వరూప, వలందాస్ రమేష్, బొమ్మ వెంకటేశ్, రచ్చ బాలరాజు, ఈరమ్మ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని సన్మానించారు.

మున్నూరు కాపు సంఘం పట్టణ కమిటీ..

భువనగిరిటౌన్ : పట్టణంలో శ్రీ సీతారామ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు భాస్కర్, ఉపాధ్యక్షులుగా పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్నం శ్రీనివాస్, నువ్వుల సత్యనారాయణ, బుర్ర రాకేష్ తాడెం రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పోకల రవీందర్, కార్యదర్శులు బెల్లంకొండ ఉపేందర్, పోకల ఎట్టయ్య, కోశాధికారిగా చింతకింది కృష్ణమూర్తిని ఎన్నుకున్నారు.

ఎల్‌ఓసీ అందజేత

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దేవరపెల్లి ధనమ్మకు మంజూరైన రూ. 5 లక్షల ఎల్‌ఓసీని ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపెల్లి భూపాల్ రెడ్డి, అప్పిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడుగు శ్రీరాములుకు సన్మానం

చౌటుప్పల్ : ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన పట్టణ కేంద్రానికి చెందిన బడుగు శ్రీరాములును మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల 1986-87బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముటుకుల్లోజు పాండురంగాచారి, నిమ్మల యాదగిరి, సత్తయ్య, ముటుకుల్లోజు అశోక్‌చారి, బడేటి అశోక్, బాలగోని వెంకటేష్, ఊదరి మోహన్, ఏనుగు కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఆనంద్, పద్మ, సునీత, సుభాషిణి, వనజ, విజిత, అజిత, జనాబాయి, రాణి, చిట్టిబాబు, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలు.. సమస్యలకు నిలయాలు

గుండాల : రైతులకు వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉండేందుకు, సాగు అంశాలపై ఎప్పటికప్పుడు రైతులతో సమావేశమయ్యేందుకు వీలుగా ప్రతి వ్యవసాయ క్లస్టర్ కు ఒకటి చొప్పున గత ప్రభుత్వం రైతువేదికలను నిర్మించింది. ఇందులో భాగంగా మండలంలోని వస్తాకొండూర్, పెద్దపడిశాల, గుండాల, సీతారాంపురం, వెలమజాల, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఎంఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ.22లక్షలతో రైతు వేదికలను నిర్మించారు. రైతు వేదికల్లో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం అసంపూర్తిగా ఉంది. మంచినీటి సౌకర్యం కల్పించలేదు. చుట్టూ ప్రహరీలు సైతం పూర్తి చేయలేదు. దీంతో అసౌకర్యాల మధ్య వ్యవసాయ శాఖ అధికారులు విధులు నిర్వహించాల్సి వస్తోంది. వివిధ పనులు, సమావేశాలకు వచ్చే రైతులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రైతు వేదికల్లో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయించి మౌలిక వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.


గుండాల రైతు వేదిక


నిరుపయోగంగా మరుగు దొడ్లు

వసతులు కల్పించాలి



గుండాల రైతు వేదికలో కనీస వసతులు లేవు. మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉన్నాయిం. మంచినీటి సౌకర్యం కూడా లేదు. సమావేశాలకు వచ్చినప్పుడు వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను పూర్తి చేయించి కనీస వసతులు కల్పించాలని కోరుతున్నాం.

– దయ్యాల అరవింద్, రైతు, గంగాపురం

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


చెక్కులు అందజేస్తున్న విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను తీసుకువస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్యరెడ్డి, వైస్ చైర్మన్ మాధార్‌గౌడ్, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, బందారపు భిక్షపతి, ఎరుకల హేమేందర్‌గౌడ్, పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి క్రీడా పోటీలు

ఆలేరురూరల్ : ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించన్నుట్లు ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీల తెలిపారు. ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల మైదానాన్ని పరిశీలించి మాట్లాడారు. డాక్టర్ ఆరుట్ల రామచంద్రారెడ్డికమలాదేవి జ్ఞాపకార్థంగా ఖోఖో, కబడ్డీ వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, వ్యాయమ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, పూల నాగయ్య, మాదాల జోసెఫ్, దశరథ రెడ్డి, మహేష్, కృష్ణ, చంద్రమౌళి, సందీప్, శివాజీ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన


భువనగిరి : అర్ధనగ్నంగా మోకాళ్లపై నిల్చుని నిరసన తెలుపుతున్న హమాలీ కార్మికులు


చౌటుప్పల్‌లో..

భువనగిరి : సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. సివిల్ సప్లయ్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సంబంధించి పెంచిన కూలి రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా హమాలీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్‌బాబు, హమాలీ యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముదుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బోజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి,కిష్టయ్య, పరుశురాములు, రాజు, స్వామి, నర్సింహ, నరేష్, శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : సివిల్ సప్లయ్ హమాలీల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాం వద్ద హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా అర్ధనగ్నంగా మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రెహ్మాన్, బోదుల యాదయ్య, కొక్కు సైదులు, కె.శంకరయ్య, ఈశ్వర్, వెంకటయ్య, లింగస్వామి, శ్రీకాంత్, సంజీవ, స్వామి, మహేష్, ధనమ్మ పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

ఆలేరురూరల్ : సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆదివారం ఆయన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, పల్లె శ్రీనివాస్, కొరుటూరి శ్రీనివాస్, సంపత్, దడిగె కృష్ణ, చంద్రయ్య, వెంకటయ్య, యాకూబ్, సంతోష్ పాల్గొన్నారు.

మోత్కూరు : సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా హమాలీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. సమ్మెకు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు పురుగుల రవి, జీడయ్య, జంగ నర్సయ్య, మల్లయ్య, వెంకటయ్య, కిష్టయ్య, పరశురాములు, మచ్చగిరి, రాములు, అనిల్, రమేష్, సోమన్న, శ్రీను, మచ్చగిరి పాల్గొన్నారు.

రామన్నపేట : సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్లకు సంబంధించిన జీఓను విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆదివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా సివిల్ సప్లయ్ గోదాం వద్ద అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, సహాయకార్యదర్శి ఎర్ర రమేష్, బత్తుల సత్తయ్య, శివరాత్రి సమ్మయ్య, గొరిగె నర్సింహ, శంకరయ్య, బండ స్వామి, అంజయ్య, నగేష్, రవి, ఉపేందర్, బాలరాజు, మహేష్, పెంటయ్య, అచ్చాలు, అనిల్, శ్రీను, లింగస్వామి, నర్సింహ, సరిత పాల్గొన్నారు.


రామన్నపేట : మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీ కార్మికులు


మోత్కూరులో..

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రాజాపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని శ్రీవిద్యానికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన 2004-05 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాంటెండెంట్ గొట్టిపర్తి భాస్కర్‌గౌడ్, ఉపాధ్యాయులు అశోక్, రాంచందర్, అశోక్, మాధూరి, విద్యార్థులు బండి అనిల్, నోముల శ్రీశైలం, సురేష్, వెంకటేష్, వైష్ణవి, రాజేశ్వరి, రజిని, హరిప్రియా, రజిత తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 1999-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు బి. నారాయణరెడ్డి, గుండు సుదర్శన్, మహ్మద్ అలీషరీఫ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కటకం శ్యామ్ సుందర్, ఎం. రజనీకాంత్, తడక మధుసూదన్, బోగ ప్రవీణ్‌కుమార్, హరిప్రసాద్, ఉపేందర్, అంకం శ్యామ్, సీత లక్ష్మణ్, తడక మనోహర్, నిమ్మల భాస్కర్, బోడ దయానంద్, కాసుల గణేశ్, నారి రాజేందర్, రమావత్ రాజు, గోరుకంటి రవీందర్, పెద్దిరెడ్డి శ్రీను, బిల్ల రాము, పాండు, చందు నవీన్, నర్సింహ, కోట రమేశ్, రుద్ర అయ్యప్ప, సురేందర్ రెడ్డి, మరాటి నర్సింహ, వలమల్ల సురేశ్, లక్ష్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సదర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమేష్, మల్లేష్, వెంకటేష్, ధనుంజయ్య, వెంకటేష్, జహంగీర్, ఐలయ్య, నగేష్, శంకర్‌రెడ్డి, పురుషోత్తం, సత్యనారాయణ పలువురు ఉపాధ్యాయులు తదతరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని జెడ్పీ హైస్కూల్ 1981-82 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రోజారాణి, జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మలజ్యోతి, ఎలేజర్, బెస్ట్ శోభ, ఆంజనేయశాస్త్రి, విద్యార్థులు ముత్యాల హన్మంత రెడ్డి, రవీందర్ రెడ్డి, మురళీకృష్ణ, ఉపేందర్ చారి, తోట వెంకటేష్, ప్రకాష్ రెడ్డి, రాజిరెడ్డి,సత్తిరెడ్డి, అరుణ, అరుంధతి, నర్మధ, వినోద తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


యాదగిరిగుట్ట: శ్రీవిద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో..


వలిగొండ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


బొమ్మలరామారం : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న ఎండీ.జహంగీర్

చౌటుప్పల్ రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. గ్రామ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని జైకేసారంలో ఆదివారం సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో రిలే నిరహర దీక్షలు చేపట్టారు. దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ సర్పంచ్‌ల పదవి కాలం ముగిసి ఏడాది గడుస్తున్న ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామ పాలన అస్తవ్యస్తంగా తయారైందన్నారు. స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కిష్టయ్య మాట్లాడుతూ జైకేసారం గ్రామంలో డ్రెయినేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ పాషా, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, గ్రామశాఖ కార్యదర్శి పోట్ట శ్రీనివాస్, బోదాసు వెంకటేశం, పల్లె శివకుమార్, మాడగోని మారయ్య, ఎడ్ల నర్సింహరాగీరు యాదయ్య,అన్నం రాముడు, రుద్రగోని మధు,రాకేష్ పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి


సభ్యత్వం అందజేస్తున్న సోములు

చౌటుప్పల్ రూరల్: అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.పాషా, భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు డిమాండ్ చేశారు. మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్, నాయకులు లగ్గోని శ్రీనివాస్, బాతరాజు జంగయ్య, నర్సింహ, ఫక్కీర్, బొగ్గుల కిష్టయ్య, ఇస్తారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం లలిత భర్త నీలం బాబురావు అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రూ. 25 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, కంకల కృష్ణయ్య, కాసుల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, సామ రామిరెడ్డి, ఆరూరి నరసింహ, కొండూరు భాస్కర్, సలిగంజి భిక్షపతి, లింగారెడ్డి, మల్లేశం, చిల్లర స్వామి, గాజుల ఆంజనేయులు, వెంకటేశం పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన షేక్ అమీనా, ఆదిమూలం వెంకటేశం, రెవెల్లి బాయమ్మ, గరిసె అంజమ్మ ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాలను ఆదివారం మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్ పరామర్శించారు. అనంతరం ఒక్కో కుటుంబానికి బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుర్వి రాము, గంగపురం అర్జున్, చేర్వాల సంతోష్, బండి శేఖర్‌గౌడ్, నల్ల నర్సింగ్‌రావు, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లస్వామి, మహేందర్, కందాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్, లింగ బలిజలను ఓబీసీలో చేర్చాలి


మాట్లాడుతున్న సంకటాల సోమేశ్వర్

రామన్నపేట : వీరశైవ లింగాయత్, లింగ బలిజలను ఓబీసీలో చేర్చాలని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ కోరారు. ఆదివారం రామన్నపేట మండలకేంద్రంలో జరిగిన సంఘం మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేయడంతో బలిజలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జుడుగుల ఆడవప్ప, పురాణమఠం మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు మోకాళ్ల వీరేష్, అమిరిశెట్టి భద్రయ్య, రాం శివకుమార్, గోదుమల సంగప్ప, బాపూరి మల్లికార్జున్, ఆళ్ల బాలకృష్ణ, కొండయ్య, ఏనూతల రమేష్, పల్లం మనోజ్‌కుమార్, భద్రప్ప, అన్నపూర్ణ, భాగ్యమ్మ, సరిత, పుష్పమ్మ , శోభ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీ సభ్యులు

భువనగిరి : పట్టణంలోని బైపాస్ రోడ్డులో ప్రభుత్వ ఐటీఐ కళాశాల వద్ద అండర్ పాస్ నిర్మించాలని కోరుతూ ఈ నెల 20న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య, కో కన్వీనర్లు మందడి సిద్దారెడ్డి, సిల్వేరు మధు కోరారు. ఆదివారం మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాలుగు మండలాలు 40 గ్రామాలకు పైగా ప్రజలు రాకపోకలు సాగించే రోడ్డు వద్ద అండర్ పాస్ నిర్మించకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కోమురెల్లి వెంకట్ రెడ్డి, శ్రీశైలం, సత్యనారాయణ, మహేష్, పోషయ్య, రాములు, మల్లికార్జున్‌రెడ్డి, రాములు, శోభ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి : పట్టణంలోని శ్రీ వాణి విద్యాలయం స్థాపించి 50సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 19న నిర్వహించనున్న పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని పూర్వ విద్యార్థులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ రమేష్, దోంత లక్ష్మణ్ అన్నారు. ఆదివారం పాఠశాలలో స్వర్ణోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మధు, లక్కిరెడ్డి, సతీష్, నందు, శేషగిరిరావు, మనోహర్, వెంకటేష్, రాము, గణేష్, ఓంప్రకాష్, నాగేందర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చేగూరి మల్లేశం ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 15 వరకు నిర్వహించనున్న క్రీడా పోటీల పోస్టర్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఆసక్తి కలవారు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

నిండుకుండలా చెక్ డ్యామ్

ఆత్మకూరు(ఎం) : ఆత్మకూరు(ఎం)-కొరటికల్ గ్రామాల మధ్య బిక్కేరు వాగులో రూ. 4.61 కోట్లతో నిర్మించిన చెక్ డ్యామ్ తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి వరద నీటితో నిండి నిండుకుండను తలపిస్తోంది. చెక్‌డ్యామ్ నిండడంతో సాగునీటికి ఇబ్బందులు ఉండవని బిక్కేరు వాగు ఆయకట్టు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.


నిండుకుండను తలపిస్తున్న చెక్ డ్యామ్

క్యాలెండర్ ఆవిష్కరణ

అడ్డగూడూరు : మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను ఆదివారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల ఇన్‌చార్జ్ పూజారి సైదులు , బాలెంల మల్లయ్య , పరిగేల సత్యనారాయణ, తుప్పతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు అందజేత

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగల్-6 క్రికెట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొట్లోళ్ల శ్యామ్‌గౌడ్ ఆదివారం జెర్సీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, అచ్చయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవ్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, శివకుమార్, మల్లిఖార్జున్, బాను, నవీన్, జవాజి, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కట్ట నరసింహా రెడ్డికి నివాళి

ఆలేరురూరల్ : మండలంలోని మందనపల్లి గ్రామంలో సీపీఐ(ఎంఎల్) ఎన్‌డీఆర్ ఆధ్వర్యంలో కట్ట నరసింహా రెడ్డి వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జెన్నె మల్లేష్, కోల అనిత, కడకంచి రాజయ్య, కొత్తపేట చంద్రయ్య, వస్పరి బాలమల్లేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి, నాయకులు అంజయ్య, వరలక్ష్మి, నాగరాజు, స్వామి, లక్ష్మి, నర్సయ్య, లక్ష్మయ్య, అంజయ్య, మల్లయ్య, సాయిలు, యాదయ్య, సునీల్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అడ్డగూడూరు : అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని డి.రేపాక గ్రామానికి చెందిన రవిరాజు ఎలాంటి అనుమతులు లేకుండా తన ట్రాక్టర్‌తో ఇసుక తరలిస్తుండగా పట్టుకుని రవిరాజుపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.